జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 12 నవంబర్ 2025 పేజీలు : 14






2 లో..

## భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు



## క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని

క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అండర్ 19-14 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం.

2 లో..

# బాలికల పాఠశాలను నిత్యం విజిట్ చేస్తా

**ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):** మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఘనంగా ప్రారంభించారు. మంగళవారం నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14,19 పోటీలను నిర్వహించిన ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల క్రీడల్లో ...మిగతా 2లో



## సరైన తేమశాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

7



## కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)** కొనుగోలు చేసిన ధాన్యాన్ని హమాలీల ద్వారా లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగులు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు తేమశాతం చెక్ చేసారా? ప్రతిరోజు అగ్రికల్చర్ ఏఈఓ కేంద్రానికి వస్తున్నారా? ఈరోజు ఎన్ని కుప్పలు కొనుగోలు చేశారు.





## ఢిల్లీ పేలుళ్ల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

వార్త 2లో

# భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**తుంగతుర్తి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):**

భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులు, విషయపరిజ్ఞానాన్ని సంపాదిస్తే ఇంటర్ తో పాటు, అన్నింటిలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందరికీ పుస్తకాలు వచ్చాయా? సిలబస్ ఎంతవరకు అయిందని? హాస్టల్లో భోజనం బాగుందా? చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని అడిగారు.అనంతరం చదువు ప్రాధాన్యత, పదవ తరగతి ప్రాముఖ్యతను ఆయన తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు. దీనివల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్లో సీటు వస్తుందని, అంతేగాక ఏదైనా ఉపాధి ,ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగుతారని చెప్పారు. పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని, దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని, ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం, అభ్యసనం చేయాలని అన్నారు. ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని, ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని ఆయన విద్యార్థులకు సూచించారు.అనంతరం ఇదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు .కలెక్టర్ వెంట ఎంఈఓ శాంతయ్య ఉన్నారు.

# డిల్లీ పేలుళ్ల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

కోదాడ టౌన్,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో జిల్లాలో అప్రమత్తత వాతావరణం నెలకొంది. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో మంగళవారం జిల్లా పోలీస్ భద్రతా విభాగం విస్తృత భద్రతా తనిఖీలు చేపట్టింది.బస్టాండ్, కూరగాయల మార్కెట్, షాపింగ్ మాల్స్ వంటి జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, స్పెషల్ పార్టీ పోలీసులు నిఘా కొనసాగించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, బస్సులు, లగేజీ, షాపులు, అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు సవివరంగా తనిఖీలునిర్వహించారు.అనుమానితులపై నిఘా కట్టుదిట్టంపట్టణంలో కొత్త వ్యక్తుల కదలికలు, మాదకద్రవ్యాల రవాణా, నిషేధిత పదార్థాల చలామణి నిరోధం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. లాడ్జ్ యజమానులు గుర్తింపు రుజువు లేని వ్యక్తులకు వసతి ఇవ్వవద్దని హెచ్చరించారు.డాగ్ స్క్వాడ్ సిబ్బంది మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాలను గుర్తించే ప్రత్యేక శునకాలను వినియోగించి తనిఖీలు చేశారు. జిల్లా పోలీస్ అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



# బాలికల పాఠశాలను నిత్యం విజిట్ చేస్తా



(మొదటి పేజీ తరువాయి)



చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ, క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు. ఇప్పటి నుంచి బాలికల పాఠశాలను నిత్యం విజిట్ చేస్తానన్నారు. బాలుర పాఠశాలలో కూడా విజిట్ చేస్తానన్నారు. తెలుగువారికి క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తారు వి ఎస్ లక్ష్మణ్ క్యాబినెట్ మంత్రి అజారుద్దీన్ ఐపీఎల్ 6 కొట్టిన క్రీడాకారుడు షెమిద్దీన్ లాంటి క్రీడ ప్రముఖులను ఆదర్శంగా తీసుకోవాలని ఈ దిగజాల కృషి క్రమశిక్షణ పట్టుదల యువతకు ఆదర్శమని క్రీడలతో మానసిక ధైర్యం పెరుగుతాయన్నారు. కవాతు చేసిన విద్యార్థులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, ఆర్ సి ఓ స్వప్న, మండల విద్యాధికారి తరి



రాము, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్, వేణు ప్రిన్సిపల్ రవికుమార్, ఎస్సై ముత్తయ్య పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని**

**క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**

**అండర్ 19-14 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం.**

**విద్యార్థుల సాంస్కృతిక నాట్యాలతో అలరించాయి**

**నాగార్జునసాగర్ నవంబర్ 11 ప్రజా జ్యోతి**

క్రీడల ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు.మంగళవారం నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే



గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అధ్యక్షతన జిల్లాస్థాయి అండర్ 19-14 క్రీడా పోటీలు అత్యంత వైభవంగా నిర్వహిస్తు న్నారు,ఈ క్రీడా పోటీలను ప్రారంభోత్సవానికి ముఖ్య



అతిథిగా నల్గొండ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు,ముందుగా క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ఘనంగా ప్రారంభిం చారు,ఆ తరువాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు అనంతరం విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించి శాంతికపోతాన్ని ఎగురవేశారు విద్యార్థుల సాంస్కృతిక నాట్యాలతో అలరించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలి,ఆట పోటీలలో గెలుపోటము లు సహజమని సూచించారు,క్రీడ పోటీలతో విద్యార్థులకు మానసికోల్లాసం కలుగుతుంది విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం ఉల్లాసానిస్తాయన్నారు క్రీడల ద్వారా క్రమశిక్షణ జట్టు భావన నాయకత్వ లక్షణాలు అలవడుతాయనీ.క్రీడల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ చాటుకోవాలనీ చెప్పారు,ఇకనుంచి బాలుర పాఠశాలలో కూడా విజిట్ చేస్తానన్నారు తెలుగువారికి క్రీడల పట్ల ఎక్కువ మక్కువ చూపిస్తారు అన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్,నల్గొండ ఆర్ సి ఓ స్వప్న,పెద్దవూర మండల విద్యాధికారి తరిరాము,డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్.వేణు, నాగార్జున సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య,( పిన్సిపల్ రవికుమార్.పీడీలు,జ్యోతి,అరుణ,పిఈ టీ, వార్డెన్,అజేయ్,ఉపాధ్యాయులు, మల్లికార్జున రావు,శర్మ,కిరణ్,సుబ్బన్న, వాసు,సైదులు,రవి,తదితరులు,ఉపాధ్యాయునిలు, తదితరులు పాల్గొన్నారు.

# మమత న్యూట్రిషన్ సెంటర్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి, నవంబర్ 11,(ప్రజాజ్యోతి ):

పట్టణ కేంద్రంలో మమత న్యూట్రిషన్ సెంటర్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి కేక్ కట్ చేసి సెంటర్ నిర్వాహకురాలు మమతకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి ఆధారము. పౌష్టికాహారం ప్రతి ఇంటికి చేరాల్సిన అవసరం ఉంది. ఇటువంటి సెంటర్లు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు శ్రేయస్సు అందిస్తున్నాయి" అని అన్నారు.



కార్యక్రమంలో కొండమల్లేపల్లి ఈవో డాక్టర్ నాయక్, స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నేడు,రేపు మిర్యాలగూడ పట్టణంలో తాగునీటి సరఫరా లో అంతరాయం

## ఈ నెల 12నుంచి 30వరకు నల్లా కనెక్షన్ల ఆన్ లైన్ కోసం ఇంటింటి సర్వే

## - కమీషనర్ జి. శ్రీనివాస్

మిర్యాలగూడ, నవంబర్ 11,( ప్రజాజ్యోతి ):



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 12 13 తారీకులలో మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ తెలిపారు. రాంనగర్ బంధం బ్రిడ్జి వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు జరుగుతుండటం వలన రెండు రోజులు తాగునీటి సరఫరా లో జరిగే అంతరాయాన్ని పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని 48 వార్డులలో నల్ల కనెక్షన్లు ఆన్ లైన్ లో పొందుపరిచి తద్వారా నల్లా పన్నులు వసూలు చేసేందుకుగాను ఈనెల 12 నుండి 30 వ తారీకు వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. సర్వే పారదర్శకంగా వేగవంతంగా జరిపేందుకు వార్డ్ ఆఫీసర్లు, వాటర్స్ సప్లై సిబ్బందికి వార్డుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రొఫార్మా ప్రకారం పూర్తి వివరాలను నమోదు చేసి ఎప్పటికప్పుడు మున్సిపాలిటీలోని కంప్యూటర్ విభాగంలో ఆన్లైన్లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణ ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

# రైతులను ఆదుకోవాలంటూ సబ్ కలెక్టర్ కు రైతుసంఘం నాయకుల వినతి

మిర్యాలగూడ, నవంబర్ 11,( ప్రజాజ్యోతి ):



మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ రైతు సంఘం నాయకులు మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. రైస్ మిల్లుల పరిశీలనకు వచ్చిన సబ్ కలెక్టర్ను సూర్య రైస్ మిల్లులో కలిశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు,జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్యలు మాట్లాడుతూ తుఫాను వలన వందల ఎకరాలు నేలమట్టమై రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని నేటి వరకు అగ్రికల్చర్ అధికారులు పంట నష్టం పై సర్వే చేసేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ఏ గ్రామానికి అయినా పోలేదన్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడుతూ పండించినటువంటి వరి ధాన్యాన్ని కోసేందుకు కోత మిషన్లు దొరక్క చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తుఫాన్ దాటికి దిగుబడి తగ్గిపోయిందని, ఇప్పటివరకు కోసిన పొలాల్లో ఒక ఎకరానికి 25 బస్తాల నుండి 30 బస్తాల వరకే దిగుబడి వచ్చిందని,దాని వలన రైతులు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదన్నారు. ధాన్యం తడిసి రంగు మారడంతో మిల్లర్లు కొర్రీలు పెట్టి రైతుల దగ్గర నుండి ధాన్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారన్నారు. అసలే తుఫాను వలన నష్టపోయిన రైతులకు పెట్టుబడి కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. మిల్లర్లు ధాన్యానికి అభ్యంతరాలు పెట్టకుండా బేషరతుగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధరలు తగ్గించవద్దని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల లింగయ్య, ఎం ఆశీర్వాదం డి ఉపేందర్,బి బాలకృష్ణ జి సతీష్,జి వెంకటయ్య, మట్టయ్య,రవీందర్,నాగు నాయక్,వెంకన్న, శివలింగం,రాములు యాదగిరి,విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

# అనాథ చిన్నారికి అండగా నిలిచిన డా. కృష్ణ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

కొండమల్లేపల్లి,నవంబర్ 11,(ప్రజాజ్యోతి):

మానవత్వం మరొకసారి హృదయాలను హత్తుకునేలా నిలిచింది.దేవరకొండ గాంధీనగర్కు చెందిన అనిత అనే గృహిణి ఇటీవల కాలేయ క్యాన్సర్తో కన్నుమూయగా, ఆమె కూతురు చిన్నారి అనిశ్చిత భవిష్యత్తుతో ఒంటరిగా మిగిలిపోయింది. ఈ ఘటన స్థానికంగా దిగ్భ్రాంతి మరియు బాధను కలిగించింది.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ వైద్యుడు డా. కృష్ణ గారు ముందుకు వచ్చి, ఆ చిన్నారికి అండగా నిలిచారు. సంజీవని హాస్పిటల్ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అందించారు. వైద్య వృత్తి కేవలం ఉపాధి కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టంచేశారు.పేద కుటుంబాలు, ఆపదలో ఉన్న రోగులకు ఎల్లప్పుడూ సహాయహస్తం చాచి ఆదుకుంటూ వస్తున్న డా. కృష్ణ గారి దాతృత్వం దేవరకొండ ప్రజల్లో విశ్వాసాన్ని, గౌరవాన్ని మరింత పెంచింది.ఈ సందర్భంలో పట్టణ ప్రముఖులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, సేవా కార్యకర్తలు డా. కృష్ణ గారిని అభినందిస్తూ, ఆయన చేసిన సేవను హృదయపూర్వకంగా ప్రశంసించారు.



# జామియా ఇస్లామియా పాఠశాల లో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

భువనగిరి,నవంబర్ 11

(ప్రజాజ్యోతి)మంగళవారం రోజున భువనగిరి పట్టణంలోని స్థానిక ఖదీమ్ జామియా ఇస్లామీ అరబియా పాఠశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహిం చడం జరిగింది ఈ కార్య క్రమంలో కమిటీ అధ్యక్షుడు ఇక్బాల్ చౌదరి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర సమర యోధుడు నిజమైన దేశభక్తుడుఅని వారుఈ సందర్భంగా అన్నారు. మౌలానా అజాద్ స్వతంత్ర భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో బలమైన విద్య వ్యవస్థను పునాది వేశారని ఇది ఇప్పటికీ కూడా విద్య అభివృద్ధికి మరియు విద్యను ప్రోత్సహించడంలో కీలకంగా మారిందని వారుసందర్భంగా అన్నారు.తొలి విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ చేసిన సేవలు మరువలేనిది అని వారన్నారు. మౌలానా ఆజాద్ దేశంలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేశారు.విద్యాభివృద్ధికి చేసిన కృషికి గాను మౌలానా ఆజాద్ జయంతి రోజును జాతీయ విద్యా దినోత్సవం గా జరుపు కుం టున్నారని వారు అన్నారు.విద్యార్థులు మౌలానా ఆజాద్ అడుగు జాడల్లో,నడిచి కష్టపడి అంకితభావంతో చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని వారు ఈ సందర్భంగా కోరారు. మౌలానా అజాద్ చేసిన సేవలకు గాను వారికి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత భారత రత్న అవార్డు కూడా అందించాలని వారు సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ గౌరవ అధ్యక్షులు ముస్తాక్ చౌదరి,అత ఉర్ రెహమాన్,గౌరవ సలహా దారులుఅబ్దుల్ మతీన్, ఉపాధ్యక్షులు ముస్తఫా ఖాద్రి ప్రధాన కార్యదర్శి కాజమ్ అహ్మద్,కార్యదర్శులు ఇక్బాల్ అహ్మద్ అబ్దుల్ గఫ్ఫార్,సభ్యులు మొహమ్మద్ ముస్తఫా,ఉస్మాన్ చౌదరి,సుజావద్దీన్ హసనుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎస్సై వెంకన్న గౌడ్

చండూరు నవంబర్ 07 (ప్రజా జ్యోతి)



శుక్రవారం నాడు నల్లగొండ ఇండోర్ స్టేడియంలో 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ -14, అండర్ -17 బాల బాలికల కరాటే పోటీలలో స్థానిక గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొని విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి వెళ్లి విజయం సాధించి చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళల భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన వారిలో ఎం. శ్రీనిధి (అండర్ -17), గోపీలత (అండర్-17) ఎం చక్రధర్ (అండర్-14)లు,అదేవిధంగా సిల్వర్ మెడల్ సాధించిన టి.అన్నవరం (అండర్-17) సి.హెచ్. విష్ణు (అండర్-17) పి.సహస్ర (అండర్-14) లు సన్మానం పొందిన వారిలో ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, పిఈటి సాయిరాం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మిత్రునికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం



తుంగతుర్తి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):

తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన సందు వినోద్ మాతృ మూర్తి ఎల్లమ్మ కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా, గతం లో తల్లి తండ్రి చనిపోయిన మిత్రునికి ధైర్యంగా వారి కుటుంబానికి ఉండాలని వారికి మనోధైర్యాన్ని నింపడానికి మేమున్నాం అంటూ చిన్ననాటి మిత్రులు కాంగ్రెస్ పార్టీ మిత్రులు అందరూ కలిసి రూ .20000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కొండరాజు, ఉప్పుల రాంబాబు, పెండెం రామ్మూర్తి, ఎస్ కే హుస్సేన్, గోపగాని వెంకన్న, ఎనగందుల అఖిల్, ఎండి అబ్దుల్,అక్కినపల్లి నరేష్, సందు రామ్మూర్తి, సందు వంశీ, ఎనగందుల మణికుమార్, పాల్గొన్నారు.

# రోడ్లను కమ్మేస్తున్న కంపచెట్లు

## పొంచి ఉన్న ప్రమాదం

## డబల్ రోడ్డు కాస్త సింగిల్ రోడ్డుగా మారిన వైనం

## తరచుగా ప్రమాదాలు

చింతలపాలెం నవంబర్ 11 (ప్రజా జ్యోతి) :

చింతలపాలెం మండల కేంద్రం నుండి దొండపాడు, చింతలపాలెం - మేళ్లచెరువు రహదారులు ప్రమాదకరంగా మారాయి. ఇరువైపులా కంప చెట్లు, పిచ్చి మొక్కలు మరికొన్ని చోట్ల హరితహారం లో భాగంగా వేసిన మొక్కలు పెరిగి వాటి కొమ్మలు రోడ్డుపైకి వచ్చి డబల్ రోడ్డు కాస్త సింగిల్ రోడ్లుగా మారాయి. కొన్నిచోట్ల మరి ప్రమాదకరంగా మారి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. డబల్ రోడ్డు అని వేగంగా దూసుకొస్తున్న వాహనాలకు టిప్పర్లు, లారీల రూపంలో మృత్యుగండం పొంచి ఉంది. ఇక రాత్రిపూట ప్రయాణం అంటే ప్రత్యక్ష నరకమే అని చెప్పాలి. రహదారి పక్కన ఉన్న కంపచెట్ల వల్ల చెత్తాచెదారం పేరుకుపోగా. మూల మలుపుల వద్ద కంప చెట్లు దట్టంగా పెరిగి రహదారి కనిపించపోవడంతో నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. గతంలో చింతలపాలెం, మేళ్లచెరువు రహదారిపై మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం కనిపించక బస్సు డ్రైవర్ అకస్మాత్తుగా స్టీరింగ్ తిప్పడంతో బస్సు బోల్తా పడిన ఘటన విదితమే, ఇవే కాక అనేక ద్విచక్ర వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అయినా మూల మలుపులు వద్ద ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లను తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.





# మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

కోదాడ టౌన్,నవంబర్ 11 (ప్రజా జ్యోతి):

మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం కోదాడ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ ఆరుగురు పట్టుబడినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు. పట్టుబడిన వారిని మంగళవారం కోర్టులో హాజరు పరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 /- జరిమానా విధిస్తూ జడ్జి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సత్యనారాయణ తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు....మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగే ప్రదేశాన్ని పరిశీలించిన డిఈ

మాట నిలబెట్టుకున్న విద్యుత్ శాఖ అధికారులు





**గుండాల నవంబర్ 11(ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో భూమి ఖరీదు చేసి విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించారు నిర్మాణం కోసం సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులు జరగలేదు ఇటీవల విలేకరులు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి మండలంలో ఉన్న విద్యుత్ సమస్యలను తీర్చాలని జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించిన జిల్లా అధికారులు స్పందిస్తూ ఈరోజు గుండాల ఏఈ నరసింహ ఆధ్వర్యంలో సీతారాంపురం గ్రామంలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని కన్స్ట్రక్షన్ అధికారులు సుధీర్ బాబు ఏఈ వెంకటేశ్వర్లు స్థలాన్ని పరిశీలించి భూమికి సంబంధించిన వివరాలను గుండాల ఏఈ నరసింహను అడిగి తెలుసుకున్నారు గ్రామస్తుల సహకరించినట్లయితే రెండు నెలల్లో విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తామని అన్నారు వీరితోపాటు కాంట్రాక్టర్ లింగయ్య వెంకన్న ప్రభాకర్ రెడ్డి మోహన్ ఎల్ ఎం శంకర్ ఉన్నారు.

# ఘనంగా మల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు





**కొండమల్లేపల్లి,నవంబర్ 11, (ప్రజా జ్యోతి):**

మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ గౌడ్ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**రైతులు తెచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లోపు ట్యాబ్ ఎంట్రీ చేయాలి**



**తుంగతుర్తి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):**

రైతులు తెచ్చిన ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులు ధాన్యాన్ని 17 శాతం తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకొని తాలు లేకుండా మిషన్‌లో తూర్పార పట్టాలన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి క్వింటాకు ఏ-గ్రేడ్ రూ.2389లు, బి-గ్రేడ్ రూ.2369 మద్దతు ధర పొందాలన్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లోపు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తెచ్చిన ధాన్యం 17 శాతం తేమ ఉన్న మిల్లర్లు తరుగు పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందించి ఎలాంటి సమస్య లేకుండా మిల్లర్లతో మాట్లాడి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ దయానందం, ఎంపీడీవో శేష కుమార్, సొసైటీ సీఈఓ శేర్ల యాదగిరి, ఆర్ఐ శ్రీనివాస్, ఐకేపీ నిర్వాహకురాలు లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై 26న దేశవ్యాప్త నిరసనలు

## -4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

నిడమనూరు ,నవంబర్ 11(ప్రజాజ్యోతి):మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 26న జరగనున్న దేశవ్యాప్త నిరసనలను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణలు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మంగళవారం సిఐటియు నిడమనూర్ మండల జనరల్ బాడీ సమావేశం ఇంజమూరి శివ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. నవంబర్ 26న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త నిరసన జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నిడమానూరు మండల సిఐటియు కన్వీనర్ గా కోమండ్ల గురువయ్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, బొడ్డు లింగయ్య, తోటపల్లి బాల నారాయణ, చిత్రం శీను, మోక్షిత్, వింజమూరు ఉదయ్, గోలి లక్ష్మీనారాయణ, ఇరిగి కోటయ్య, ధనమ్మ, మల్లేశ్వరి, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ,ఈదమ్మా, మంగమ్మ, వింజమూరు పుల్లయ్య, లాలు, మైసయ్య, రాములు,తదితరులు ,పాల్గొన్నారు.



# వెన్నెల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో ఘనంగా అబుల్ కలాం జయంతి

**భువనగిరి, నవంబర్ 11**

(ప్రజాజ్యోతి)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు వారి సూచనల మేరకు భువనగిరి జిల్లా కేంద్రం లోని వెన్నెల ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషన్ కళాశాలలో నేడు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా సంస్థ కార్యదర్శి,వి,మాధవిలత న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమములో న్యాయ మూర్తి మాట్లాడుతూ విద్యను ఆర్జించటమే కాదు, ఆర్జించు కున్న విద్యను ఒక ప్రణాళికతో తమ ఆశయాన్ని నెరవేర్చు కోవాలని తెలిపారు, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వారి పుట్టినరోజు సందర్భంగా ప్రతీ సంవత్సరం నవంబర్ 11 వ తేదీనాడు జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుం టున్నామని చదువు పాత్ర మానవ సమాజంలో మహోన్న త పాత్ర,నిర్వహిస్తుందని, నేటి విజ్ఞాన ప్రపంచంలో ఇంకా అక్షరాస్యత కొనసాగడం విచారమేనని తెలిపి విద్యార్థులకు న్యాయ సేవ సంస్థ చట్టం,మాదక ద్రవ్య నిషేధం,రాజ్యాంగ స్ఫూర్తి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.వెన్నెల విద్యా సంస్థల డైరెక్టర్ డా.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతి భవితవ్యం విద్యార్థుల. విజ్ఞానంపై ఆధారపడి ఉందని ఈ




సంవత్సరం ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్,మరియు విద్య - ఆటోమేషన్ ప్రపంచంలో మానవ సంస్థను సంరక్షించడం అనే నేపథ్యంగా నిర్ణయిం చబడిందనితెలిపిప్రతీ సంవత్సరం,తమ సంస్థనుండి మెరుగైన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమములో సంస్థ హెచ్.ఒ.డి ప్రసాద్, ప్రిన్సిపల్స్ జి. వెంకట్ రెడ్డి, జహంగీర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎస్.సాయి శ్రీనివాస్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సభ్యులు అంజయ్య నేటి రోజును పురస్కరించుకొని విద్యార్థులకు సందేశం అందించారు.

# కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలి

**కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నాయకులు నలజాల శ్రీనివాసరావు**



**అనంతగిరి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):**

కోదాడలో నవంబర్ 16 వ తేదీ ఆదివారం రోజు జరిగే కాకతీయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగే వనభోజనాలను విజయవంతం చేయాలని కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం నాయకులు నలజాల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం అనంతగిరి మండలంలోని వాయిలసింగవరం గ్రామంలో కార్తీకమాస వనభోజనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కమ్మ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ దోరకంట దగ్గర గల ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో వనభోజనాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కమ్మ సామాజిక వర్గ కుటుంబ సభ్యులంతా హాజరు కావాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో కమ్మ సంక్షేమ సంఘం నాయకులు నలజాల శ్రీనివాసరావు ,సాతులూరి హనుమంతరావు, కర్రి సుబ్బారావు ,చిట్టిబాబు, వాయిలసింగవరం గ్రామ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొల్లు సుబ్బారావు, హనుమంతు, లక్ష్మినరసింహారావు, గద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

## 15మంది నిందితుల నుండి 2.5కేజీల గంజాయి, 5సెల్ ఫోన్లు స్వాదీనం

## పరారీలో కీలక సూత్రదారి

**మిర్యాలగూడ,నవంబర్ 11,( ప్రజాజ్యోతి )**

: గంజాయిని కట్టడి చేసేందుకు పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నప్పటికీ, అక్రమదందా కు అలవాటుపడ్డ కేటుగాళ్లు పోలీసుల కళ్ళు కప్పి గుడ్డు చప్పుడు కాకుండా వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా ఆట కట్టించారు మిర్యాలగూడ పోలీసు. 15 మంది నిందితుల వద్ద 2.5 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకోగా మరో కీలక సూత్రధారి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీకే రాజశేఖర్ రాజు నిందితుల వివరాలను వెల్లడించారు. వన్ టౌన్ పరిధిలోని తాళ్లగడ్డ, షాబునగర్, ఇందిరమ్మ కాలనీలకు చెందిన షేక్ అఫ్రోజ్, షేక్ హైమద్, నేనావత్ అశోక్, మహమ్మద్ నసీరుద్దీన్ బాబా,వాళ్ళవాయి నవీన్, మల్లెబోయిన రాకేష్ లు సాయిరాం అనే గంజాయి విక్రయ దారుడు ద్వారా గంజాయి సేవానానికి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అతని వద్ద గంజాయి కొనుగోలు చేసి అగ్రిగోల్డ్ వెంచర్ లోని నిర్మానుష్య ప్రదేశంలో గంజాయి సేవిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు వన్ టౌన్ సిఐ నాగభూషణరావు ఎస్ఐ సైదిరెడ్డి లు తమ సిబ్బందితో దాడి చేసి వారిని అదుపులోకి తీసుకోగా వారి వద్ద 1.4కేజీల గంజాయి ఒక సెల్ ఫోన్ లభ్యమైనట్లు తెలిపారు. మరో కేసులో టూ టౌన్ పరిధిలో సీతారాంపురం, బంగారుగడ్డ, శాంతినగర్ ముత్తిరెడ్డి కుంటలకు చెందిన ఉప్పుటోళ్ల అమరలింగం, మహమ్మద్ జునైద్, మహమ్మద్ గౌస్, షేక్ జావీద్, బొడ్డు శ్యామ్, పులిజాల లక్ష్మీనారాయణ, నాశ బోయిన గణేష్, బొమ్మ జి గౌతమ్ నంద, మహమ్మద్ తాజుద్దీన్ లలో ఉప్పుటోళ్ల అమరలింగం ఈజీగా డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయాన్ని ఎంచుకున్నాడు. ఆంధ్రప్రదేశ్లోని విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి తక్కువ ధరకు గంజాయి తీసుకువచ్చి మిగిలిన నిందితులకు విక్రయించగా, వారు గంజాయి సేవించడంతోపాటు మరికొన్ని చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి ఇతరులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఎన్ఎస్పి క్యాంప్ లోని కళాభారతి పక్కన నిర్మానుష్య ప్రదేశంలో గంజాయి కొనుగోలు చేసేందుకు రాగా పక్క సమాచారంతో టూటౌన్ సీఐ జెట్టి సోమ నరసయ్య, ఎస్ ఐ రాంబాబులు తమ సిబ్బందితో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 1.1 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలపై ఎస్పీ శరత్చంద్ర పవార్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కట్టడి చేస్తున్నామన్నారు. ఎవరైనా గంజాయి మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడ్డ, వినియోగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేసులను చాకచక్యంగా చేదించిన వన్ టౌన్,టూ టౌన్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.




# యువ కవి ఉపేందర్ కు సత్కారం

**మోతె నవంబర్ 11(ప్రజాజ్యోతి):**

రామదాసు సాహితీ, కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో "సాహిత్య సంగ్రామం -3" పేరుతో వినూత్నంగా కవిసమ్మేళనం, పుస్తకావిష్కరణలు నిర్వహించారు. కూకట్ పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఛారిటబుల్ ట్రస్టో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. కవులకు వేదిక దగ్గరే అంశం ఇచ్చి, ముప్పై నిమషాల సమయంలో కవితలు వ్రాయించారు. ఆ కవితలతోనే కవి సమ్మేళనం నిర్వహిం చారు. ఐదుగురు కవులను ఎంపిక చేసి వారికి నగదు బహుమతులు అందజేశారు. ఇందులో సూర్యపేట జిల్లా మోతే మండలం నామవరం గ్రామానికి చెందిన యువ కవి,ఉపాధ్యాయుడు చిట్యాల ఉపేందర్ ద్వితయ స్థానంలో నిలిచి,



సభికులను ఆకట్టుకునందుకు గాను ముఖ్య అతిథులుగా విచ్చేసిన కె. కిరణ్ కుమార్ (ఏసీపీ, క్రైమ్ బ్రాంచ్), సాధనాల, రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్ రెడ్డి, వైరాగ్యం ప్రభాకర్, దూత రామకోటేశ్వరరావు, భీమా శ్రీనివాసరావు, రవీంద్ర బాబు అరవా , జే.వి కుమార్ చేపూరి, ఎం.వి. చంద్రశేఖరరావులు ఉపేందర్ ను శాలువా మెమొంటో, నగదు బహుమతితో ఘనంగా సత్కరించారు

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి

### మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట కలెక్టరేట్,నవంబర్ 11(ప్రజాజ్యోతి)**

:విద్య ద్వారా ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మౌలానా అబుల్ కాలం ఆజాద్ ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యను అభ్యసించే వారి సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందన్నారు.భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా, స్వాతంత్ర్య సమరయోధులుగా సేవలందించారని అన్నారు.ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా, బెంగాల్ కరువును దృష్టిలో ఉంచుకొని దేశానికి స్వాతంత్ర్యం వస్తే తప్ప దేశ ప్రజలకు స్వేచ్ఛ దక్కదని పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.బెంగాలీ, అరబిక్,పర్షియా, ఉర్దూ, ఇంగ్లీష్ వంటి ఎన్నో భాషలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రావీన్యుడని, మైనార్టీ వర్గాల వారి సంక్షేమం కోసం ప్రత్యేకించి ఉర్దూ వార్తాపత్రికలను సైతం తెప్పించారని అన్నారు.ముస్లిం కమ్యూనిటీలో సాంఘిక సంస్కరణల కోసం కృషి చేశారని, అన్ని రంగాలలో ముస్లింలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుకున్నారని పేర్కొన్నారు.ఐఐటీలు, జామియా ఇస్లామీయా యూనివర్సిటీతో పాటు, ఉన్నత విద్యా సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ప్రజల్లో విద్య ద్వారా చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేశారని, అభివృద్ధికి విద్య ఒక్కటే మార్గమని ఆయన ప్రగాఢంగా విశ్వసించారని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠశాల విద్యలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా సూర్యాపేట జిల్లాలో విద్యలో నాణ్యతతో పాటు, అభ్యసన సామర్థ్యాలను పెంచేందుకు అన్ని స్థాయిలలో జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. కేజీబీవీలు ,మోడల్ పాఠశాలలు అన్ని విద్యాసంస్థల్లో మార్పుల కోసం కృషి చేస్తున్నామన్నారు.విద్యార్థులను ప్రోత్సహించి ముందుకు తీసుకు వెళ్లడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని, సూర్యాపేట జిల్లాను అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు . జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ,పలువురు మైనార్టీ పెద్దలు కలీం అహ్మద్,అబూబాకర్ సిద్ధికి, అంజద్ అలీ, టిఎన్జీవో సెక్రటరీ శ్యామ్



తదితరులు మాట్లాడారు.మత పెద్ద అక్తర్ మౌలానా, అంజద్ అలీ, తెలంగాణ మైనారిటీస్ ఎంప్లాయిస్ ప్రెసిడెంట్ షేక్ బడే సాబ్, స్కూల్ అసిస్టెంట్ జాఫర్ షేక్,అడ్వకేట్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్, వక్ఫ్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ అబూబాకర్ సిద్ధఖి,మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్,ఉర్దూ జర్నలిస్ట్ ఖలీల్ అహ్మద్ అఫిజ్,ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, డిటిఓ రవి కుమార్,డిడబ్ల్యూఓ నరసింహ రావు, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఏడిఎస్ఎల్ఆర్ శ్రీనివాసరెడ్డి,డివైఎస్ఓ వెంకటరెడ్డి,అధికారుల ు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సరైన తేమశాతంతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11(ప్రజాజ్యోతి):**

సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.మంగళవారం తిరుమలగిరి మండలం తొండ,కోక్యా నాయక్ తండా,ఫణిగిరిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తొండలో ఎఫ్పీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ఆ కొనుగోలు కేంద్రానికి ట్యాగింగ్ చేసిన మిల్లు వివరాలు,ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత ముందు పంపించాలని ఇది వరకే చెప్పడం జరిగిందని అన్నారు.ధాన్యం తడిచినప్పటికి ఇబ్బంది లేకుంటే మిల్లులకు పంపించాలని, పౌరసరఫరాల అధికారులు మిల్లర్లతో మాట్లాడి ధాన్యం తీసుకునే విధంగా చర్చించాలన్నారు.అనంతరం కోక్యానాయక్ తండాలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం డ్రైయర్ ను పరిశీలించారు.రైతులతో మాట్లాడుతూ ఎంత దాన్యం తీసుకువచ్చారని,తేమశాతం ఎంత ఉందని అడిగారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న వివిధ రకాల రిజిస్టర్లను పరిశీలించారు. సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తున్నది లేనిది తనిఖీ



చేశారు.57 మంది రైతులు దాన్యం తీసుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.కొనుగోలు కేంద్రానికి నియమించిన ఏఓ ,ఏఈఓ వివరాలను అడగడమే కాకుండా వారితో మాట్లాడారు.ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి లారీలు, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ట్రక్ సీట్ వివరాలను అడిగారు.కేంద్రం ద్వారా ఇప్పటి వరకు చేసిన చెల్లింపులు తదితర వివరాలన్నింటిని తెలుసుకున్నారు.ఫణిగిరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించారు.టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.తూకం సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాము, తహసిల్దార్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### – సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ, నవంబర్ 11,( ప్రజాజ్యోతి ):**

హమాలీ వర్కర్లకుసంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఐటియుకార్యాలయంలో రైస్ మిల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్ హమాలీలకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుర న్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రైస్ మిల్ కార్మికులకు అందడం లేదని వాపోయారు. నిత్యం కుటుంబ పోషణ కోసం రైస్ మిల్లులలో వెట్టి చాకిరీ చేస్తున్న హవాలీ వర్కర్లకు సంక్షేమ పథకాలువర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైస్




మిల్లులలో కనీస సౌకర్యాలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పని భద్రత కల్పించాలని, పిఎఫ్,ఈఎస్ఐ పూర్తిగా వర్తింపచేయాలన్నారు. కనీస వేతనాలు అందే విధంగా చూడాలని కోరారు. హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి సంఘం బలోపేతం కోసం పాటుపడాలన్నారు. హమాలీ వర్కర్ల కు సిఐటియు ఎప్పుడు అండగా ఉంటుందన్నా రు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి,యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లింగమయ్య, గుణగంటి రామచంద్రూ,సుబ్బారావు, గాలయ్య, వెంకటేశ్వర్లు, అంజి,వినోదమ్మ,సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాధ వికర్కణ

**అనంతగిరి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి):**


మండల కేంద్రంలో తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ ముప్పై ఆరవ (36) రోజు సుమారుగా 330 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. మంగళవారం అన్నప్రసాద వితరణ దాతలుగా కోదాడ వాస్తవ్యులు గుండపనేని సురేష్,రమ్య అమరనాయిని శేషగిరిరావు కూతురు వ్యవహరించినారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, పందిరి వీరయ్య గురుస్వామి, వెంకటేశ్వర్లు, నరసింహారావు,కొమెర వెంకన్న,గాదం శ్రీను, వీరయ్య,పాలూరి లింగయ్య, గరిడేపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆంజనేయ స్వామి కి ఆకుపూజ

**యాదగిరి గుట్ట నవంబర్11(ప్రజజ్యోతి)**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం రోజు క్షేత్ర పాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణు పుష్కరిణి ఆవరణలో గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం వారు మన్య సూక్త పారాయణముతో అభిషేకం నిర్వహించారు. సింధూరంతో అలంకరించిన స్వామివారికి వివిధ రకాల సుగంధం వెదజల్లే ద్రవ్యాల పూలమాలలతో అలంకరించి నాగవల్లి దలార్చన నిర్వహించారు. ఇట్టి ఆకు పూజలో భక్తులు మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు....



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలి



వలిగొండ నవంబర్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలని స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వెల్వర్తిలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఆయన పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను పూర్తి స్థాయిలో నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలనీ, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ప్రతి వారము నిర్మాణ పురోగతిపై నివేదికను సమర్పించాలనీ అధికారులకు సూచించారు.ఇసుక సరఫరాలో లబ్ధిదారులు, ట్రాక్టర్ యజమానులతో మాట్లాడి తక్కువ



ధరకు సరఫరా చేయించాలని తెలిపారు.

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న బోజనాలు మాయతో కూడిన సరుకులతో అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.మంగళవారం జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు ఆయన వెల్వర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న బోజనాలు పరిశీలించి విద్యార్థులకు నాణ్యతతో కూడిన బోజనాలు అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

# 10 వ తరగతి మెమో, టీ సి మిస్సింగ్

పాలకవీడు, నవంబర్ 11(ప్రజా జ్యోతి):



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం పరిధిలోని కోమటికుంట గ్రామస్తుడైన పరంగి లోకేష్ తండ్రి శ్రవణ్ కుమార్ అను వ్యక్తి నవంబర్ 7,2025 న కోమటికుంట నుండి పాలకవీడు కి ఆటోలో వెళుతున్న సందర్భంలో మార్గమధ్యంలో తనతో పాటుగా తీసుకెళుతున్న ఒరిజినల్ 10వ తరగతి మెమో, టీ సి లు ఎక్కడో పోవటం జరిగింది.ఎవరికైనా దొరికితే 9666345352 ఈ నంబర్ కి తెలియజేయగలరు.

# విద్యుత్ షాక్ తో ప్రభుత్వ ఆసుపత్రి దగ్ధం



వలిగొండ నవంబర్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి)

మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో విద్యుత్ షాక్ తో మంటలు అంటుకొని గ్యాస్ పైప్ తగలబడి గ్యాస్తో మంటలు వ్యాపించాయి.పరిస్థితి గమనించిన సిబ్బంది వెంటనే రామన్నపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు.అప్పటివరకు ఆసుపత్రిలో మంటలు వ్యాపించి దట్టమైన పొగలు కమ్ముకోవడంతో అక్కడ ఉన్న ప్రజలు కిటికీ అద్దులు ధ్వంసం చేసి నీరు చల్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు..అప్పటివరకు ఆసుపత్రిలోని ఇన్వెటర్, బ్యాటరీలు, దర్వాజ కిటికీ కర్టన్లు, కుర్చీలు పూర్తిగా కాలిపోయాయి.సమాచారం తెలిసిన జిల్లా వైద్యాధికారి మనోహర్, డిప్యూటీ డి అండ్ ఎం ఎచ్ ఓ డాక్టర్ యశోద, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ వేణుమాధవ్ లు అక్కడికి వెళ్ళి పరిస్థితిని పరిశీలించారు.ఆసుపత్రి సిబ్బందికి రమేష్ కు మొఖం, కాళ్ళకు కాలి గాయాలు అయ్యాయి.

### ఫామ్ ఆయిల్ సాగు రైతులకు అవగాహన సదస్సు

నాంపల్లి, నవంబర్,11(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంగళవారం ఫామ్ ఆయిల్ సాగు రైతులకు అవగాహన సదస్సు కల్పించారు.ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతులకు పామ్ ఆయిల్ ,పెంపుడు మరియు కాపు విధానం కాపు వచ్చిన తర్వాత అమ్ముకునే విధానం, గిట్టుబాటు ధర తదితర అంశాలను రైతులకు వివరించారు. ఎస్సీ, ఎస్టీలకు 100% సబ్సిడీ, బీసీలకు 90% సబ్సిడీ, ఓసీలకు 80% సబ్సిడీ వస్తుందన్నారు. కాబట్టి రైతులు పామ్ ఆయిల్ సాగు చేసి అధిక దిగుబడితో లాభాలు పొందాలన్నారు. త్వరలో మండలంలో గ్రామాలలో పామ్ ఆయిల్ పై అవగాహన చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో కో-ఆపరేటివ్ సబ్ రిజిస్టర్ బండారు శివ, మానెటింగ్ ఆఫీసర్ భరత్, సిఈఓ నితీష్ , సిబ్బంది వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.



# సిసిఐ వెంటనే క్వింటాలకు పదివేల రూపాయలు మద్దతు ధర పెంచాలి - నూనె వెంకటస్వామి



నార్కట్ పల్లి, నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ):

సీసీఐ వెంటనే క్వింటాలకు పదివేల రూపాయలు ప్రకటించాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వరలక్ష్మి కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోల్గే నక్క పై తాటికాయ పడ్డ చందంగా " వరస తుపానులతో ఇబ్బంది పడుతున్న రైతన్ననికి కేంద్ర ప్రభుత్వం సిసిఐ దుర్మార్గ నిర్ణయాల వల్ల పత్తి రైతులు వలవల ఏడుస్తున్నారని, ఇటువంటి దుర్మార్గపు దుస్థితి నుండి బయటపడ వేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం శ్రద్ధ తీసుకోవడం లేదని ఆయన వాపోయారు. సీసీఐ వెంటనే క్వింటాలకు పదివేల రూపాయలు చొప్పున మద్దతు ధర పెంచాలి అని, కిసాన్ యోజన ఈ యాప్ ను రద్దుచేసి స్లాబ్ సిస్టం రద్దు చేయాలని, సీమ శాతాన్ని 8 నుండి 12 కు పెంచాలని, ఎకరాకు ఏడు క్వింటాల నుండి 12 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేసుకోవాలన్నారు. లేనిచో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఎస్ నాయకులు ఉయ్యాల లింగస్వామి, నాగిళ్ల యాదయ్య, ఉండ్రాతి కృష్ణ, బోయ సృజన్ భరద్వాజ, సోమ రామిరెడ్డి, యనమల శివ పాల్గొన్నారు.

## కులమత బేధాలు లేకుండా శ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం

మునుగోడు, నవంబర్, 11, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధానంలో దుబ్బగాలువకు చెందిన షేక్ అబ్దుల్ అఖిల్ ఆధ్వర్యంలోముస్లిం సోదరుడు లు కలిసి కులమత బేధాలు లేకుండా అయ్యప్ప స్వాములకు ఒక్కరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, మరియు గురుస్వామి బొడ్డు యాదయ్య స్వామి, సాగర్ల లింగస్వామి, పోలే వెంకన్న స్వామి, నరేందర్ స్వామి, మల్లేష్ స్వామి, పంతులు అర్చకులు శ్రీనివాస్ స్వామి, శ్రీరామోజు మధు, శివగుత్తి రాజు, రాము, జగన్ ,తదితరులు అయ్యప్ప స్వామి లు పాల్గొన్నారు



# విద్యుత్ అంతరాయం ప్రజలు సహకరించాలి- ఏఈ శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 11 (ప్రజాజ్యోతి)

పట్టణ కేంద్రంలో అలాగే మున్సిపాలిటీలోని రేవణపల్లి గ్రామంలో బుధవారం రోజున 11 కెవి లైన్లో చెట్ల కొమ్మలు కొట్టడం జరుగుతున్నది. కావున పట్టణ కేంద్రంలో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు రేవణపల్లిలో ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ఉజ్వల భవిష్యత్ కు పదవ తరగతి మొదటి అడుగు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 11(ప్రజాజ్యోతి)**

:భవిష్యత్తుకు పదవ తరగతి మొదటి అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.పదవ తరగతిలో మంచి



మార్కులు,విషయ పరిజ్ఞానాన్ని సంపాదిస్తే ఇంటర్ తో పాటు అన్నింటిలో రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అందరికీ పుస్తకాలు వచ్చాయా,సిలబస్ ఎంతవరకు అయిందని,హాస్టల్లో భోజనం బాగుందా అని,చదువులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం చదువు ప్రాధాన్యత,పదవ తరగతి ప్రాముఖ్యతను తెలియజేస్తూ పదవ తరగతిలో మంచి మార్కులు వచ్చేందుకు బాగా కష్టపడి చదవాలని, జీవితంలో ఏదైనా సాధించేందుకు పదవ తరగతి తొలిమెట్టు అని అన్నారు.దీని వల్ల అనుకున్న కళాశాలలో ఇంటర్ లో సీటు వస్తుందని తెలిపారు.ఏదైనా ఉపాధి,ఉద్యోగాలకు పదవ తరగతిని అడుగుతారని చెప్పారు.పరీక్షల పట్ల భయం లేకుండా చదవాలని,దానివల్ల తప్పులు లేకుండా రాస్తే మంచి మార్కులు వస్తాయని, ఇందుకు భయాన్ని వదిలివేయాలని అన్నారు.ఏ రోజు పాఠాలు ఆరోజు సాయంత్రం తిరిగి ఒకసారి చదువుకోవాలని, పరీక్ష వాతావరణంలో చదవడం,అభ్యసనం చేయాలని అన్నారు.ఒక అంశం పట్ల సమాచారం తెలిస్తే భయం అనేది ఉండదని,ఆత్మవిశ్వాసంతో చదవడం వల్ల అనుకున్నది సాధించవచ్చని అన్నారు.జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధన కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం అదే ఆవరణలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఓ వరం

## ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం



**చౌటుప్పల్, నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ) :**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని సిపిఐ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొంత లబ్ధి చేకూరుతుందని అన్నారు. పేద ప్రజలు ఎవరైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుంటే ఆరు నెలల లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్న పేదవాళ్లకు అండగా నిలుస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, నాయకులు ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నరసింహ, టంగుటూరి రాములు, రోషణగారి అంజయ్య, బద్దుల సుధాకర్, నీల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో







**అనంతగిరి ,నవంబర్ 11 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో హరి సింగ్ మంగళవారం సందర్శించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను,విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన వంటలు చేసి పెట్టాలని వంట మనుషులకు,ఉపాధ్యాయులకు సూచించారు.భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు,సరుకులు,కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.నాసిరకమైన బియ్యం,ఇతర ఆహార పదార్థాలు,కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని పాఠశాల వసతులపై ఆరా తీశారు.ఆయన వెంట హెచ్ఎం సలీమా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు ఉన్నారు.

# ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని యజమానుల పై చర్యలు తీసుకోవాలి

**నల్లగొండ నవంబర్ 11 (ప్రజా జ్యోతి )**

రాష్ట్రీయ శ్రీరాం సేన ఆధ్వర్యంలో నల్గొండ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ , ఫుడ్ సేఫ్టీ జోనల్ ఇంచార్జ్ జ్యోతిర్మయి లను, కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిధి లో తనిఖీలు నిర్వహించాలని, ఆహార నాణ్యత ప్రమానాలు పాటించని యజమానులకు జరిమానాలు, నోటీసులు విధించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు, పౌర హక్కుల పరిరక్షణ చట్టము 1955, పౌర హక్కుల పరిరక్షణ నిబంధనలు 1977, జాతీయ మానవ హక్కుల కమిషన్ (కార్య విధానం) నిబంధనలు 1994, సంబంధించి, వ్యక్తి ప్రాణానికి, స్వేచ్ఛకు, రక్షణ హక్కు వ్యక్తి స్వేచ్ఛ, జీవించే హక్కులకు భంగం ఆటంకం, అంతరాయం, కలిగే విధంగా శాఖాహారం, మాంసాహారం, విక్రయదారులు, లైసెన్స్ కలిగి లేని ఫుడ్ విక్రయ షాపులకు నోటీసులు జారీ చేయలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడద, కుక్కల బెడద అధికంగా ఉన్నందున తగు చర్యల ద్వారా నియంత్రించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ శ్రీరాంసేన, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జల్లెల గోవర్ధన్, కన్నెకంటి క్రాంతి కుమార్, రిటైర్డ్ ఆర్మీ సత్యనారాయణ, పొట్టేపాక యాదగిరి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ ధాన్యం దిగుమతి చేయడం లో అలసత్వం వహించొద్దు

## అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

## రైస్ మిల్లును తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ జే. శ్రీనివాస్

**చిట్యాల నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రైస్ మిల్లర్స్ ధాన్యం కొనుగోలు విషయంలో దిగుమతి చేయడంలో అలసత్వం వహించరాదు అని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు చిట్యాల పట్టణంలోనీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరా రైస్ ఇండస్ట్రీస్ మిల్లు, పట్టణంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి మాట్లాడుతూ రైస్ మిల్లర్స్ ధాన్యం కొనుగోలు విషయంలో అలసత్వం జరుగుతుందని ఫిర్యాదు రావడం జరిగింది ఫిర్యాదు మేరకు రైస్ ఇండస్ట్రీని తనిఖీ చేసి యాజమాన్యంతో వివరాలు అడగగా ధాన్యం లో మట్టి పెడ తాలు, తేమశాతం రాకపోవడంతో ఇబ్బందికరమైన విషయం ఏర్పడిందని అన్నారు. ధాన్యం విషయంలో సమస్య ఉంటే పరిష్కరించే ప్రయత్నం చేసి త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం



కొనుగోలు సెంటర్లో ధాన్యం తేమశాతం పరీక్ష చేసి మిల్లర్స్ కు పంపించాలని ధాన్యం కొనుగోలు స్పీడ్ పెంచాలని అన్నారు. అనంతరము చిట్యాల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతికి సంబంధించిన రికార్డులను, పెండింగ్ ఫైల్స్ ను పరిశీలించి



త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, ఇంచార్జ్ ఎమ్మార్వో విజయ చిట్యాల సింగిల్ విండో చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, ఆర్ ఐ లు జానీ షరీఫ్, అమర్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కన్నెకల్ లో రైతులకు.. కన్న తిప్పలు

## కొనుగోలు కేంద్రం లో ధాన్యం తూకంలో మోసమంటూ ఆరోపణలు

## హమాలి, డ్రైవర్ మామూళ్ళంటూ అదనంగా వసూళ్లు చేస్తున్నారని రైతుల గగ్గోలు

**మాడ్గులపల్లి, నవంబర్ 11,( ప్రజాజ్యోతి ):**

రైతులను కష్టాలు వెంటాడుతున్నాయి.. ఒకవైపు ప్రకృతి కన్నెర్ర చేస్తుండగా.. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు నాన్న అగచాట్లు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యదళారులకుఅమ్మి మోసపోకుండా ప్రభుత్వమే ఐకెపి, పిఎసిఎస్ ల ఆధ్వర్యం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అందించాలని కృతనిశ్చ యంతో ఉన్నప్పటికీ కిందిస్థాయి సిబ్బంది నిర్వాకం తో రైతులు గోస పడుతూనే ఉన్నారు. కొనుగోలుకేంద్రాలలో కొందరుఅవినీతిఅధికారుల చేష్టల



వల్ల పలురకాల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే బోనస్ సొమ్మును కొట్టేసే ఉదంతం ఇటీవల వెలుగులోకి వచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడిన పిఎసిఎస్ సిబ్బందిని కలెక్టర్ సస్పెండ్ చేసినప్పటికీ కొందరి తీరు మారడం లేదు. మాడుగుల పల్లి మండలంలోని కన్నెకల్ లో నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో స్థానికుడైన సిబ్బంది ఒకరికి కొనుగోలు బాధ్యతలు అప్పగించడంతో తన ఇష్టానుసారంగా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా డనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి.రైతులు కన్నెకల్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసి పడిగాపులు కాస్తున్న,సీరియల్ ను మెంటైన్ చేయకుండా ముందు వచ్చిన రైతుల ధాన్యాన్ని కాంటాలు వేయకుండా తనకిష్టమైన వ్యక్తులకు సంబంధించిన దాన్యం ఎప్పుడు వచ్చిన కాంటాలు వేస్తున్న విషయం బహిరంగ రహస్యమేనని రైతుల సమాచారం. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీససౌకర్యాలను ఏర్పా టు చేయకపోగా,రైతుల నుండి అధిక తూకం, హమాలి మామూలు, లారీ డ్రైవర్ మామూలు,ఇతర ఖర్చుల పేరుతో రైతుల నుండి ధాన్యాన్ని సేకరిస్తూ నిర్వాహకులు మోసాలకుపాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలైన టెంటు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యం, పట్టా లు లేకపోవడం శోచనీయం. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దాన్యం కొనుగోలు కేంద్రం లోపలికి లారీ వచ్చే అవకాశం లేకపోవడంతో ఇదే అదునుగా లారీని రోడ్డుపై నిలిపి ఉంచి,కాంటాలు వేసిన ధాన్యాన్ని లారీలో వేసి పంపించడానికి సొంతంగా ట్రాక్టర్ ను ఏర్పాటు చేసుకొని బస్తాకు రూ.5 రూపాయలు కిరాయి చెల్లించడం తో పాటు లారీకి అదనంగా బస్తాకు రూ .1 రూపాయి చెల్లించాలంటూ రైతునుండి బస్తాకు ఆరు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని



రైతులు వాపోతున్నారు. బస్తా 40.700 కిలోల చొప్పున కాంటా వేయాల్సి ఉండగా 42 కేజీల చొప్పున కంట వేస్తూ మోసాలకుపాల్పడుతున్నారని రైతులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులను ఆశ్రయించిన ఆగని అవినీతి :-

మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల వ్యవహార శైలి పై స్థానిక రైతులు డి ఎస్ ఓ కు ఫిర్యాదు చేయగా స్పందించిన డి.ఎస్.ఒ కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టా లని అధికారిణి ని ఆదేశించడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అవినీతిని అడ్డుకట్టవేసి అవినీతి కి పాల్పడిన నిర్వాహకులపై చర్యలు చేపట్టాల్సి ఉండగా రైతుల తో మాట్లాడి ఇక నుండి ఇలాంటి సంఘటనలు జరగబోవు అని రైతులను స్థానిక నిర్వాహకులను సమన్వయం చేసినట్లు సమాచారం.దీంతోఅధికారులు వారు వారు ఏకమైతే అవినీతి ఎలా బయటికి వస్తుంది అంటూ రైతులు గుసగుస లాడుకుంటున్నారు.ఇప్పటి కైనా ఉన్నతా ధికారులు స్పందించి ఐకెపి కేంద్రాలలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టి ఆరుగాలం అష్టకష్టాలు పడి పంటలు సాగుచేసిన రైతుల ధాన్యానికి మద్దతు ధరను అందించి,అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.ఈ విషయమై వివరణ కోరెందుకు నిడమనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తో పాటు విచారణ అధికారిణి ని ఫోన్ లో సంప్రదించిన ప్పటికీ స్పందించకపోవడం గమనార్హం .



# జాతీయ రహదారిపై బస్సు దగ్ధం

## బస్సులో ప్రయాణిస్తున్న 29 మంది ప్రయాణికులు సురక్షితం

## విహారి ట్రావెల్స్ బస్సులో చెలరేగిన మంటలు

## నిమిషాల్లో దగ్ధం

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**చిట్యాల నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి 65 పై మంగళవారం నాడు తెల్లవారు జామున జరిగిన ప్రమాద ఘటనలో విహారి ట్రావెల్స్ కు చెందిన %చీూ 01 దీ% 3250 నంబర్ గల బస్సు పూర్తిగా కాలిపోయింది. హైదరాబాదు నుండి నెల్లూరు జిల్లా కందుకూరు కి 29మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు తెల్లవారుజామున 2గం. ల సమయంలో వెలిమినేడు గ్రామ



శివారులోనీ పిట్టంపల్లి స్టేజి వద్దకు రాగానే ఇంజన్ నుండి పొగలు రావడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్ శ్రీనివాసు బస్సును వెంటనే పక్కకు ఆపి బస్సులో ఉన్న ప్రయాణికులను దిగమని కోరడంతో అందరూ అత్యవసర ద్వారాల ద్వారా దిగడంతో ప్రాణాపాయం తప్పింది. కొందరు అద్దాలు పగలగొట్టుకుని బయటికి దూకారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చినా వారు వచ్చేలోపు నిమిషాల్లోనే బస్సు పూర్తిగా కాలిపోయిపోయింది. కొందరు ప్రయాణికులు వస్తువులు కూడా బస్సులో కాలిపోయాయనీ వాపోతున్నారు. సమాచార అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఇంజన్ లో సాంకేతిక సమస్యతో షాక్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని పూర్తి విచారణ చేస్తామని సీఐ కైగూరి నాగరాజు తెలిపారు.



# లక్ష్మణాపురం భూ నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

## 2013 భూసేకరణ చట్టం ప్రకారం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదు

## భూ నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చర్చించాలి

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడి



**నాంపల్లి, నవంబర్,11 తేదీ (ప్రజాజ్యోతి)**

:భూ నిర్వాసితులను, ముంపు బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వము విఫలమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు ఆగిపోయిన పనులను పరిశీలించారు. భూ నిర్వాసితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమకు సరైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వకుండా పూర్తిగా నష్టం జరిగిందని, నిండా ముంచిందని భూ నిర్వాసితులు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. భూ నిర్వాసితులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు నేను ఇక్కడికి వచ్చానని అన్నారు. మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వద్ద పలు వాగ్దానాలు చేశారని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని మండిపడ్డారు. ప్రస్తుత మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మణాపురం బాధితులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆడపిల్లల కన్నీళ్లు చూస్తే కడుపు తరుక్కుపోతుందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శాసనసభలో భూనిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి వారికి ప్యాకేజీ వచ్చేలా చూడాలన్నారు. ప్రాజెక్టుతో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల భూములు ఎకరానికి నాలుగు, ఐదు లక్షలు మాత్రమే ఇచ్చారు. కానీ ఇప్పుడున్న ధరలతో పోలిస్తే చాలా తేడా ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న భూమి ధరల ప్రకారము ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత పొలాల్లోకి నీళ్లు వెళ్లే సందర్భంలో 18 ఏళ్లు నిండిన యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకపోతే హైదరాబాదులో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడిస్తామని వెల్లడించారు.

# ముమ్మరంగా జిల్లా డాగ్ స్క్వాడ్ బృందంతనికీలు

## -పౌరుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తనిఖీలు ...సి ఐ చరమందరాజు

**హుజూర్ నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి)**

డిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల సంఘటన దృశ్య సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలో జిల్లా పోలీస్ భద్రతా విభాగం పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా బస్టాండ్ ఆవరణలో బస్సులు నిలుపు ప్రాంగణాలను ,బస్సులు, ప్రయాణికుల లగేజీ అనుమానిత వ్యక్తులను దుకాణాలను కూరగాయల




మార్కెట్, షాపింగ్ మాల్స్ వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా పౌరుల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ మోహన్ బాబు, ఆర్ ఎస్ఐ అన్వర్, పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి యోగా పోటీలకు రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు

**చౌటుప్పల్, నవంబర్ 11 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని రోజ్ బడ్స్ పాఠశాల విద్యార్థులు



రాకేష్, ఉమేష్, లిథిక్ ప్రియన్, అన్విక్ష, సాథ్విక్ రెడ్డి, అఖిల్ లు జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రోజ్ బడ్స్ పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జానీ బేగం తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జానీ బేగం మాట్లాడుతూ డిసెంబర్ 27, 28 తేదీలో మానిక్‌పూర్ ఏఎంటీఏ హౌరాలో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లుగా ఆమె తెలిపారు.



# చెరువు అక్రమణలపై కలెక్టర్ కు పిర్యాదు చేసిన దేవబిక్షం మాదిగ






మఠంపల్లి, నవంబర్ 11(ప్రజా జ్యోతి)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో గల చింతలమ్మ గూడెం చెర్వు, పెదవీడు ఊరచెర్వు చెర్వు ను కొంతమంది అక్రమంగా ఆక్రమించు కొని వ్యవసాయం చేస్తున్నారని, మరికొంత మంది బిల్డింగ్ లు నిరామిస్తున్నారని టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక దేవబిక్షం మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయం పై ఆయన మాట్లాడుతూ అక్రమణలపై తాను తహసీల్దార్ స్థాయి అధికారి నుండి జిల్లా స్థాయి అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని ఆక్రమణ దారులంతా బాధబాబులె అని అందువల్ల వారిపై చర్యలు తీసుకోవడం లేదని జిల్లా కలక్టర్ గారిపై ఉన్న నమ్మకంతో సమస్య ను ఆయన ద్రుష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. వెంటనే ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి కార్యక్రమం

మునుగోడు, నవంబర్,11, (ప్రజా జ్యోతి)

మునుగోడు మండల కేంద్రంలోని ఇప్పర్తి గ్రామపంచాయతీ పరిధిలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిసహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైద్య ఖర్చులు నిమిత్తం బాధ్యత కుటుంబాలకు అందజేశారు బాధితురాలు జావిని పద్మ కు 60 వేల రూపాయలు, పుల్కారం హేమలత రూ 60,000 పుల్కారం లింగమ్మ రూ 16500, చెక్కులను అందజేసిన ఓ బి సి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొజ్జ మల్లయ్య, చీమల రాజు, యాదయ్య, బొజ్జ వెంకటేశ్వర్లు, రామచంద్ర రెడ్డి, బండమీద లింగయ్య, శేఖర్ రెడ్డి కృష్ణ, సాయికుమార్, మల్లేష్, కిరణ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు



# బీసీ డిక్లరేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉండాలి

హుజూర్ నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి)

బీసీల సామాజిక,ఆర్థిక, రాజకీయ భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని బీసీ డిక్లరేషన్ అమలుకై ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు చేపట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ కు రెండేళ్లు నిండిన సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ లో బీసీ హక్కుల సాధన సమితి మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం ముందు నల్ల కండువాలతో నిరసన తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించి నేటికి రెండేళ్లు పూర్తయిందని ఆ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల అమలు చేసేందుకు అఖిలపక్ష బీసీ సంఘాలతో ముఖ్యమంత్రి సమావేశం ఏర్పాటు చేసి సంఘ నాయకుల సూచనలతో బీసీల అభివృద్ధి కి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యల్లావుల రాములు,



రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను, బీసీ నేతలు ఛీకూరి అశోక్ మేకల సైదయ్య అమరారపు పున్నయ్య బత్తిని శ్రీనివాస్ గౌడ్ కొత్తూరి బ్రహ్మాచారి కర్నే కృష్ణ శెట్టి శ్రీనివాస్ జక్కుల రమణ వేముల అఖిల్ రావినూతల ఇందిరమ్మ పాల్గొన్నారుజెండాలు మారిన బీసీలకు ఒరిగింది ఏమీ లేదని ప్రతి బూర్జువా పార్టీ బీసీలను మోసం చేసింది తప్ప ఏ ఒక్క బూర్జువా పార్టీ కూడా బీసీలకు న్యాయం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి

## చిట్యాల పోలీస్ స్టేషన్ లో తనిఖీ

చిట్యాల నవంబర్ 11(ప్రజా జ్యోతి ప్రతినిధి)

: చిట్యాల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి సిఐ, యస్. ఐ లను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్,





లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది.స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. డయల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కె.నాగరాజు, ఎస్. ఐ ఎం.రవికుమార్, ఏ ఎస్ ఐ వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ లు, కానిస్టేబుల్ లు,మహిళా కానిస్టేబుల్ లు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టపగలు వరుస దొంగతనాల తో పోలుసులకు సవాల్ విసిరిన చోరులు

కళ్లేపల్లి, బొత్తలపాలెం లలో 13.5తులాల బంగారం, 35వేల నగదు అపహరణ

దామరచర్ల, నవంబర్ 11,( ప్రజాజ్యోతి ): పట్టపగలే వరుస దొంగతనాలతో రెండిళ్లని కొల్లగొట్టి, బంగారాన్ని నగదును అపహరించి పోలీసులకు సవాలు పిసిరారు గుర్తుతెలియని దుండగులు. స్థానికుల సమాచారం మేరకు దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన భూక్య కృష్ణ వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబమంతా పొలాలకు వెళ్ళగా ఇదే అదునుగా దొంగలు తాళాలు పగలగొట్టి రెండు తులాల బంగారం,30 వేల నగదు అపహరించకపోయినట్లు సమాచారం.బొత్తల పాలెం గ్రామానికి చెందిన పడిగపాటి గోవిందరెడ్డి ఆర్టీసీ డ్రైవర్ కావటంతో డ్యూటీకి వెళ్ళగా కుటుంబ సభ్యులు పొలం పనులు నిమిత్తం వెళ్లారు. వారింట్లో దొంగలు 12 తులాల బంగారం అపహరించకపోయినట్లు సమాచారం. ఈ ఘటనపై బాధితులు వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో క్లూస్ టీం తో ప్రాథమిక ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పెన్ పహాడ్

మెంథా తుపాన్ ప్రభావం వల్ల పంట నష్ట పోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందించాలని,ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే బిల్లులు చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు తేమ శాతం పేరుతో రైతులను మోసం చేయవద్దని కోరారుగ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించని కారణంగా గ్రామ పంచాయతీలు అభివృద్ధికి నోచుకోక అల్లాడుతున్నాయని వెంటనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు పెన్ పహాడ్ మండల పరిధిలోని గ్రామాలకు అంతర్గత రోడ్లు నిర్మించాలి, ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# నెల్లికల్ లిఫ్ట్ పనులు పూర్తి చేయాలి

## తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**హాలియా,నవంబర్11(ప్రజా జ్యోతి)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ప్రారంభించిన నెల్లికల్ లిఫ్ట్ పథకం పనులు ఇప్పటివరకు పూర్తి కాలేదు,కనీసం ఈ ప్రభుత్వమైనా వెంటనే పథకం పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని కోరారు.జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ కృష్ణా నది వద్ద జరుగుతున్న నెల్లికల్ లిఫ్ట్ పథకం పనులను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిపై ఇంజనీర్ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగు నీరు అందని పలు మండలాల పరిధిలోని రైతుల మేలు కోసం మాజీ సిఎం కేసిఆర్ ఏర్పాటు చేసిన లెఫ్ట్ కెనాల్ 25వేల ఎకరాల భూమికి సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైయిందని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రస్తుత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో నెల్లికల్ లిఫ్ట్ నిర్మాణ




పనులు నత్తనడక నడుస్తున్నాయని ఆరోపించారు. నెల్లికల్ లిఫ్ట్ పథకం పూర్తి కాకపోవడంతో రైతుల భూములకు సాగునీరు అందడం లేదన్నారు. కృష్ణానది పక్కనే ఉన్న గత పాలకుల నిర్లక్ష్య



వైఖరి కారణంగా నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న భూములకు ఇప్పటికి సాగునీరు అందడం లేదని ఆమె వాపోయారు. భారీ వర్షాల కారణంగా తడిసిన పత్తిని కొనుగోలు చేసేలా కేంద్రాలను ఏర్పాటు చేయాలని,తడిసిన ధాన్యం తేమశాతాన్ని20 కి పెంచాలని ఆమె ప్రభుత్వం డిమాండ్ చేశారు.



# తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్

**-దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్**

**-5తులాల 14 గ్రాముల బంగారం**

**-2.85 లక్షల నగదు బైక్ స్వాధీనం**

**-కేసును త్వరిత గతిన ఛేదించిన ఎస్ఐ మోహన్ బాబును సిబ్బందిని అభినందించిన సీఐ చరమందరాజు**

**హుజూర్ నగర్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి)**




తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఆంధ్రా రాష్ట్రానికి చెందిన వ్యక్తిని మంగళవారం హుజూర్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ చరమందరాజు తెలిపిన వివరాలు ప్రకారం హుజూర్ నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఈ నెల 5న తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఇంట్లో బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు, 90 వేల నగదు దొంగించబడ్డాయని బాధితుడు ముడెం గోపిరెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గోపిరెడ్డి వ్యవసాయ పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్ళగా అది గమనించిన మల్లికార్జున్ రెడ్డి (ఆంధ్ర రాష్ట్రం కృష్ణా జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామం) తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన బంగారు ఆభరణాలు 90 వేల రూపాయల నగదును దొంగించుకు పోయాడు. దొంగిలించిన బంగారాన్నీ కరగపోయించి మిర్యాలగూడెంలో అమ్మడానికి వెలుచుండగా హుజూర్ నగర్ ఎస్ఐ మోహన్ బాబు మంగళవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితుడు అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించగా ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. నేరస్తుడు బి టెక్ చదివి ఉద్యోగం రాకపోవడంతో జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పడుతున్నాడని గతంలో ఈ వ్యక్తి పై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిందితున్ని అరెస్ట్ చేసి 5 తులాల 14 గ్రాముల బంగారం, 90 వేల నగదు, ఒక బైక్, సెల్ పోన్ స్వాధీనం చేసుకునామన్నారు. సీసీ కెమెరాల పుటేజీ సహాయంతో కేసును త్వరిత గతిన ఛేదించిన ఎస్ఐ మోహన్ బాబు, సిబ్బంది నాగరాజు శంభయ్య, వీరప్రసాద్ వెంకటేశ్వర్లులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు పోలీస్ సిబ్బంది నాగరాజు శంభయ్య వీరప్రసాద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇసుకను బ్లాక్ చేసి అధిక ధరకు అమ్మితే చర్యలు తప్పవు.. జాకబ్ ఎడి మైన్స్

**మైనింగ్ మరియు పోలీస్ అధికారులు ఇసుక ట్రాక్టర్ లపై ఆకస్మిక తనిఖీలు**

**కస్టమర్లకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా బుక్ చేసుకున్న రేట్ కు మాత్రమే సరఫరా చేయాలి**

**ఇసుక బుక్ చేసుకున్న కస్టమర్లు ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే మైనింగ్ శాఖ కు గానీ,పోలీస్ లకు పిర్యాదు చేయవచ్చు**

**వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నల్గొండ టౌన్ నవంబర్ 11(ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియుజిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, మైనింగ్ అధికారులు మరియు వన్ టౌన్ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఇసుక ట్రాక్టర్ల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారందరితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఎడి మైన్స్ అధికారి జాకబ్ మాట్లాడుతూ.. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు బుక్ చేసుకున్న కస్టమర్లకు మాత్రమే, పే చేసిన అమౌంట్ కు సరఫరా చేయాలని, కస్టమర్లకు ఇసుక బాలేదని, దూరం ఉందని మాయమాటలు చెప్పి అధిక డబ్బులు వసూలు చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం ఖాయమని హెచ్చరించారు.అలాగే ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు కస్టమర్లకు కాకుండా అధికంగా డబ్బులు వస్తాయని, బ్రోకర్లకు అమ్మినట్లయితే బ్రోకర్లపై మరియు డ్రైవర్ల పై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం, ట్రాక్టర్ సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.కస్టమర్ బుక్ చేసినటువంటి అడ్రస్ కు అల్లాట్ అయిన వెంటనే ఎక్కడ ఆపకుండా డెలివరీ చేయాలని, అలా కాకుండా రోడ్లపై ఆపి, ట్రాఫిక్ జామ్ చేయడం, చుట్టూ పక్కల కాలనీ వాసులకు ఇబ్బంది కలిగించడం చేస్తే చర్యలు తప్పవని సూచించారు. ఇకనుండి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు కస్టమర్లకు కాకుండా బ్రోకర్లకు సరఫరా చేసే వారి సమాచారం సేకరించి వారిపై కేసులు నమోదు చేస్తామని, తరచుగా ఆకస్మిక



తనిఖీలు నిర్వహిస్తామని అలాగే మధ్యలో ఉండి ఈ దళారీ వ్యవస్థను నడిపించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతి ట్రాక్టర్ డ్రైవర్ తప్పనిసరిగా వాహనమునకు సంబందించిన అన్ని డాక్యుమెంట్లు కలిగి ఉండాలని



ఎంట్రీ మరియు ఎగ్జిట్ ఉండాలని సూచించారు. వాహనమునకు సంబంధించి నెంబర్ ప్లేట్ ముందు వెనక స్పష్టం గా ఉండాలని ఎవరైనా అతివేగంతో ఆ జాగ్రత్తతో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎస్ఐ సైదులు మైనింగ్ శాఖ అధికారులు ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.